# "లీలా........?"

శ్రీమతి పొత్తపి సుదేష్ణగారు

లీలా! "జీవిత మొక మహాప్రమాదము"— దీనిని నమ్మి, దీని ప్రకారము ప్రవర్తించు అవవసరంగా మనోవ్యధ బుంచుకోకు. మానవులు అకస్మాత్తుగ కలిసికొంటారు—ఆలాగే దూరమైపోతారు జీవితమే గొప్ప ప్రమాదమన్నపుడు, ఇహ భూతకాలము—అందులోను మన వలపు దినములు—(కొంత భాగం మాత్రము)—ఎప్పుడో సమసి క్షీణించిన ప్రమాదమే గద లీలా? ఈ నాడు అనేకులు భావిస్తున్న రీతిగ ఒకానొక కాలంల్లో నేనుకూడ అపర జీవిత మనునది ప్రతి వ్యక్తికి ఉంటుందనీ గాఢంగా విశ్వసించేవాణ్ణి ఈ మధురభావాలన్ని మిధ్యలే మనసు తాను జీవించియున్నంత దాక ఏవేవో పిచ్చి ఊహలను, చిత్ర విచిత్రంగా అల్లుకుంటూ విచ్చలవిడిగ విహరిస్తుంది మనుజుని మరణానంతరము, గిజగిజలాడుచుండిన మనోవీధి నిర్జన ప్రదేశ మౌతుంది "ఓ" అని జవాబిచ్చుటకుకూడ ఒక పక్కి-గాన్పించ దావీధిలో

మనుజుల ప్రవర్తన గొత్తెదాటు—అనునది ముమ్మాటికి సత్యము, లీలా! నిజాన్ని గమనించడానికి కూడ మనుజులు జంకుతారు ప్రపంచ ఘోషలో మనుజుడు తన స్వబుద్ధిని గోల్పోతాడు. ప్రాచీన కాలపు వాసనలు—దైవమును గురించి అపర జీవితానికి సంబంధించినవి—మనలను వదలక తరతరాలుగ వెంబడిస్తున్నాయి ఈ పథమునుంచి తొలగి కొత్త త్రోవబట్టుటకు మనస్సులకు స్వాతంత్ర్యము లేదే!

ఇదివరకు మరణించిన వారి స్మారక చిహ్నె లేమైనా యున్నవా? "ఆత్మ" అంటావేమో—అంతా బూటకము, చాట భారతము, జీవుడు లేవగనే శరీరము ధూళిలోమిళితమగుటయో మాతృదేవతయగు భూదేవి ఒడిలో ఒరిగి పోవుటయో సంభవిస్తుంది—ఇది జీవితగాథ—అనంతమంటారు, దీనినే "ఆత్మ అవినాశము, శరీరమే నలిగి నశించునది" అని వేదాంతు లుద్ఘోషిస్తారు ఎంత మూఢత్వము! వేదాంతమే జడమయము నేను మనసార ప్రేమించిన స్నేహితులు, బంధువులు ఏమైనారు? వారి గుర్తులేమైన ఉన్నావా లీలా? ఒక రోజు నేను కూడ వారినే అనుగమిస్తాను. .అబ్బా! తలచుకుంటే ఒకటే భయము గుండె దడ ..నేను పిచ్చివానిలాగ ప్రేలుతున్నాననుకుంటావేమో? నీకు చెప్పవచ్చిందేమిటంటే—మానవ జీవిత మొక ప్రమాదము—ఈ వాక్యాన్ని బాగా ఆలోచించు—ఎప్పటికి మనసులో నుంచుకో—మంద మతులగు ఈ మానవులవలె పిచ్చి ఊహలుంచుకోకు లీలా!

మనము కలిసికొని ఎన్ని సంవత్సరాలు గతించాయి లీలా! ఆరోజు నేను సెలవు పుచ్చుకొంటే నీవు వెక్కి వెక్కి ఏడ్చావు నేను అంతా నటన అని త్రోసి పుచ్చాను—ఈ రోజు దాక, ఇంత సమీపములో వుండికూడ నీ దర్శన భాగ్య మబ్బలేదు! లీలా, ప్రేమకింత శక్తియున్నదని ఆనాడు నేననుకోలేదు .

ఈ నాడు శాంత నీవుత్తరాన్ని నా గదిలో తడవేయగానే, గడచి మాసిపోయిన భావాలు మరల నాలో రేకెత్తి, తరంగాలుగ ఉనికి నా మనోజలధిని కలత పెట్టాయి నీవు వ్రాసిందే నిజమైతే (నీవు నా క్షేమానికై అను దినము దేవుని ప్రార్థించుట)—నేను నీకెంత కృతజ్ఞుడుగనుండాలో చెప్పలేను లీలా! నీ కింకను చిన్ననాటి వ్యామోహం వదల లేదేమో సంతోషంగా జీవించు "చిరునవ్వు మనుజున కర్ధ జీవితంబు"—లీలా వివరంగా గమనించు లేని బెంగ పెట్టుకొని కృశించి, నీ పండుపంటి యౌవనాన్ని, లావణ్యాన్ని శోకానికి బలిసీయకు జీవితము బుద్బుద ప్రాయము .ఒక గవాక్షముగుండ గదిలో ప్రవేశించి, ఎదుటి కిటికీ మార్గమున అదృశ్యమౌ మందమారుతమువంటిది

.. .లీలా నాకు తీరని కోరిక ఒకటుంది దాన్ని వెలిబుచ్చడానికి హక్కున్నదో లేదో నాకు—లేదని బాగా తెలుసు సదానందమయివికమ్ము లీలా! నీవు వ్రాశావు—"గోపీ, నావంటి దురదృష్టవంతురాలిని నీవు మరువ లేదని వినడానికి ఎంతయు గర్విస్తున్నాను" అని—ఈ వాక్యము చదువగానే నాకు విచారమైంది—లోకంలో అదృష్టవంతు లెవరు? అదృష్ట హీను లెవరు? ఆలాగనుకొన్న వారే సంతోష విచారములకు మనస్సే మూలమని, నీవు ఎప్పుడూ చెప్పే దానివి—ఈ మాట లప్పుడే విస్మరించావా, లీలా?" నేను నీకు నా నిర్దోషత్వాన్ని నిరూపించే దినమునకై ఓర్పుతో వేచియున్నాను " ఇందులో నీ మనో గాంభీర్యము నాకు వ్యక్తమయింది—నా కంటె నీవు లోకువ అని ఎంచేతో తప్పుగ భావిస్తున్నావు నాకు గల స్వాతంత్ర్యమే నీకును వున్నది నాకున్నంత మేధస్సుకూడవుంది నీకు ఇంతే కాక నీ నేరాలని విచారించి, దోషివని, నిర్దోషివని నిర్ణయించడానికి నే నెవరు, లీలా? ఈ లాగెప్పుడు భావించవద్దు ఒక విధంగా నీవు నా కంటే అధికురాలివి గావచ్చు

నీ ఉత్తరాన్ని చదివితే నా ఎడల నీ కుండిన ప్రేమ వాత్సల్యమూ ఇంకా తరుగలేదని తెలుస్తుంది .ఈవిషయం నన్నెంతో బాధించింది సుమా! నా జీవజ్యోతిని వెలిగించింది నీవే లీలా-నిన్నేలాగు మరువగలను చెప్పు. నీవు కనపరచిన ఔదార్యము,

సరళత నన్ను పరవశుణ్ణి చేశాయి  గతించిన దానికి చింతిల్లకు నీ భవిష్యత్తును అన్యాయంగ నేలపాలు చేయకు ! సంఘటన లన్నీ ప్రమాదాలే  వీటిని మనము పరిహసించాలి

. .  మీ ఊరికి వచ్చివుండి కూడ నిన్ను చూడలేక పోయాను. తరువాత నీ వచ్చట లేవని కూడ తెలిసింది . ఎంత ప్రమాదం జరిగింది ? నీ ఉనికి తెలిసియు నిన్ను దర్శింప లేక పోయాను . ఆ ఊళ్లో ఉన్న రోజుల్లో వీధుల్లో తిరుగుతుంటే  మన మిరువురము నడచిన రస్తాల్లో పోతుంటే హోటళ్లలో, కళాశాలలో—చిన్న పాపాయిలాగ ఎన్నోసార్లు గ్రుక్క త్రిప్పుకోనట్లు ఏడ్చాను  నిన్ను గుఱించి తలస్తూ నెమ్మదిగ భోంచేయ లేక పోయాను సుమా ! చార్లస్‌లాంబ్ లాంటి పిచ్చి పుల్లయ్య ననుకోకు

నేను వివాహం చేసుకొని, ఉద్యోగంలో వుంటూ నిర్మల జీవితాన్ని గడుపుతున్నాననుకున్నా వేమొ ? నేను నాలుగేళ్ల క్రిందటి నీ "గోపీ" నే—నీ వూహించినట్లు నాకు భార్యా పిల్లలులేరు  వివాహాన్ని గుఱించి నాకు విచిత్రపుటూహలున్నాయి  లీలా ! మీ అందరి లాగ ఏదో పెళ్లంటూ ఒక బంధనాన్ని తగిలించుకొని, జీవితం గడపాలని లేదు  కామేచ్ఛ లేదని చెప్పను—ఈ కామాన్ని తీర్చుకోవడం మనుజునకు గొప్ప సమస్య కాదని నా నమ్మకము  రోజులు గడిచేకొలది నాకు నీతి న్యాయముల ఎడల గౌరవము క్షీణిస్తున్నది

నేను మతోద్ధారకుల దృష్టిలో గొప్ప వ్యభిచారిగ పరిణమించవచ్చు  జీవితమే ప్రమాదమైనపుడు, ఈ పిచ్చి పెళ్లిళ్ల వెళ్లి పిల్లలు ఏ మాత్రము లీలా !—


లీలా మన జీవితంలో తిరిగి ఎప్పుడైన కలిసికోగలమా ? ఏమో . నీవు చెప్పినట్లు మనము ఎక్కడో ఎప్పుడో ఎందుకో తలవని తలంపుగ సమావేశ మగుట తటస్థింప వచ్చునేమో . ఇదికూడ ప్రమాదవశముగ సంఘటింపవలసినదే

మన ఇరువురిలో నొకరు, ఈ భౌతిక ప్రపంచమునుండి విరమించుటకు పూర్వ మొక తూరియైన, కలిసికొంటామని నా నమ్మకము (ప్రార్థనకూడ లీలా !) .. నిన్ను మరువడం అసాధ్యము లీలా ! జీవితాంతము వరకు నిన్ను స్మరిస్తూ సంతోషిస్తుంటాను

లీలా, ఇకనైన సంతోషంగ వుండవూ ?

★


గ్రైప్ సిరప్



తయారు చేయువారు
మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్
లేబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు

గ్రైప్ సిరప్ చంటిపిల్లలకు, శిశువులకు బాధలేని, హాయి అయిన విరేచనకారి  పిల్లల ఆరోగ్యాన్ని గురించి శ్రద్ధ అనుమానం తగిలితే, ఒక మోతాదు గ్రైప్ సిరప్ యివ్వండి

ఏడ్చు వారిని నవ్వించును

సెల్లింగ్ ఏజెంట్లు ..
బెస్ట్ అండ్ కో., లిమిటెడ్
P B నెం. 63 మద్రాసు.

ఒక I·T·L ప్రాడక్టు